క్లుప్తంగా

వీధి కుక్కలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు

ఎల్‌బీనగర్: కాలనీలలోని వీధి కుక్కలతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేజ్–2లో కుక్కలతో ఇబ్బంది పడుతున్నామని కార్పొరేటర్ దృష్టికి తీసుకు రావడంతో బుధవారం కుక్కలను పట్టుకోవాలని జీహెచ్‌ఎంసీ అధికారులను కోరారు. దీంతో సిబ్బంది కుక్కలను పట్టుకెళ్లారు. కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్వదినాలలో అప్రమత్తంగా ఉంటాం

- అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్ట చర్యలు
- రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్

లింగోజిగూడ: పర్వదినాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగాకుండా చర్యలు తీసుకుంటన్నామని రాచకొండ సీపీ డి.ఎస్.చౌహాన్ అన్నారు. షబ్ ఏ బరాత్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి డీఎస్ చౌహాన్ జాయింట్ సీపీ సతయనారాయణతో కలసి కమిషనరేట్ పరిధిలోని పలు మసీదులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... కమిషనరేట్ పరిధిలోని అన్ని ప్రాంతలలో ముస్లింలు ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు జరుపుకోవాడానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. మల్కాజిగిరి డీసీపీ జానకి, ఎల్‌బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయం

సైదాబాద్: విపత్కర వేళల్లో సహా మహిళా కార్మికుల సేవలు ఎనలేనివని ఐఎస్‌సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నాసుందర్‌రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం భానునగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె డివిజన్ పరిధిలో విధులు నిర్వహించే మహిళా పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రమం తప్పకుండా విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులకు డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీలవాసులు సహకరించాలని కోరారు.బీఆర్‌ఎస్ నాయకులు రాము, కార్తీక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

హయత్‌నగర్: హయత్‌నగర్ డివిజన్‌లోని పాత గ్రామంలో అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయని, పనుల్లో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పాత గ్రామంలోని రజక బస్తీలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రెండు దశాబ్దాల క్రితం వేసిన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ధ్వసమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీలను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. నాయకులు బండారి భాస్కర్, ఎర్రవెల్లి సత్యనారాయణ, స్వామి, ఆగమయ్య పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

దిల్‌సుఖ్‌నగర్: విద్యార్థులకు ఆట పాటలతో కూడిన విద్యాను అందించడం ద్వారా వారిలో మానసిక, శారీరక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని సీఎస్ఐఆర్ చీఫ్ సైంటిస్ట్ శ్రీధర్ అన్నారు. ఆర్‌కేపురం భాష్యం లిటిల్ చాంప్స్ 12వ వార్షికోత్సవాలను బుధవారం ఆర్‌కేపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యాతో పాటు క్రమశిక్షణ, వినయ విధేయతలు, దేశభక్త నేరిప్పంచి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల సీఈఓ చైతన్య మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని.. వారిని ఉత్తములుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచుతూ వారికి ఉజ్వల భవిష్యత్తును అందించలన్నారు. పాఠశాల జడ్‌ఈఓ అంకమ్మరావు మాట్లాడుతూ... భాష్యం విద్యార్థులను అన్ని రంగాలలో సమర్థులుగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఆర్‌కేపురం భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్స్ అప్పారావు, రచన తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకుట్టుకున్నాయి.

పనులను పూర్తి చేయండి

లింగోజిగూడ: అభివృద్ధి పనులలో నాణ్యత పాటిస్తూ కాలనీ వాసులకు బ్బంది లేకుండా వేగంగా పూర్తి చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ తెలిపారు. సత్యానగర్‌లో జరుగుతున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. నాయకులు రామకృష్ణ, తిరుమల్, వెంకట్‌రెడ్డి, శరణ్, సాయి పాల్గొన్నారు.



మహిళా దినోత్సవాలకు బోనాలతో హాజరైన మహిళలతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సెంట్రల్‌బ్యాంక్‌కాలనీలో పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేత ప్రభాకర్‌రెడ్డి

సత్తాచాటుతున్న మహిళలు

- చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలి
- ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి
- వాడవాడలా మహిళా దినోత్సవ సంబురాలు

మన్సూరాబాద్: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే డాక్టర్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మన్సూరాబాద్‌లోని ఎంఈ రెడ్డి గార్డెన్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ, పద్మశ్రీ అవార్డు గ్రహీత పద్మజారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ప్రోత్సహిస్తోందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో మహిళా బిల్లును ప్రవేశాపెట్టాలని కోరారు. కార్పొరేటర్ సుజాతానాయక్, మాజీ కార్పొరేటర్లు చెరకు సంగీతప్రశాంత్‌గౌడ్, గజ్జెల సుష్మమధుసూదన్, బిచినేపల్లి సుభాషిణి, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, కండక్టర్ వీరమణి, ఐఎఫ్‌ఎస్ ట్రైనీ అధికారిణి సింధూయాదవ్, అంతర్జాతీయ క్రీడాకారిణి అఖిలనాయక్, డాక్టర్ విద్యాదేవి, మాధవి, తిరుపతమ్మ, దుర్గా తదితరులు పాల్గొన్నారు.



వేడుకలకు హాజరైన మహిళలు



మహిళా ఉద్యోగులను సత్కరిస్తున్న జీఎస్ఐ డిప్యూటీ డైరక్టర్ జనరల్ వెంకటేశ్వర్‌రావు



మన్సూరాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న కొప్పుల నర్సింహారెడ్డి



సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి



జీహెచ్‌ఎంసీ సిబ్బందిని సన్మానిస్తున్న రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్‌గుప్తా



మహిళలకు దుస్తులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా



హయత్‌నగర్ డివిజన్ రాఘవేంద్రా కాలనీలో మహిళలను సన్మానిస్తున్న డీసీ మారుతీ దివాకర్



గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం



ఆర్‌కేపురంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి ఘన నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌టీపీ నేతలు

‘ట్రాన్స్‌జెండర్లు గౌరవంగా జీవించాలి’

చైతన్యపురి: ట్రాన్స్ జెండర్స్ సంఘంలో గౌరవప్రదంగా జీవించాలని సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ జానకి రెడ్డి అన్నారు. కొంత మంది ట్రాన్స్ జెండర్స్ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు ఫిర్యాదులు రావటంతో బుధవారం సాయంత్రం చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌తో కలసి సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ట్రాన్స్ జెండర్స్ నాయకులు ఆర్తి, సన మరికొంత మందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ట్రాన్స్ జెండర్లను ఇతరులు.. లేదా ఇతరులు వీరిని ఎలాంటి ఇబ్బందులకు గురిచేసినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొంత మంది ట్రాన్స్ జెండర్స్ ముఖ్య కూడళ్లు, ఫంక్షన్ హాళ్లు, పారంభోత్సవాల్లో, ఆధాత్మిక కేంద్రాలు, వారాంతపు సంతల వద్ద ప్రజలను ఇబ్బందులు పెడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి చర్యలకు పాల్పడవద్దని ట్రాన్స్ జెండర్స్‌కి అవగాహన కల్పించాలని కోరారు. కొంత మంది చేసే చర్యల వల్ల మిగిలిన అందరికీ చెడ్డ పేరు వస్తుందన్నారు. ట్రాన్స్ జెండర్స్ గౌరవంగా జీవించేందుకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

బర్త్, డెత్ సర్టిఫికెట్ల స్కాంపై చర్యలు తీసుకోవాలి

లింగోజిగూడ: బర్త్, డెత్ ధ్రువపత్రాల స్కాంపై పారదర్శకంగా దర్యాప్తు చేసిన బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్లు నాయికోటి పవన్‌కుమార్, శ్రీవాణి అంజన్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం బీజేపీ నాయకుడు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్‌ను తన కార్యాలయంలో కలసి బర్త్, డెత్ ధ్రువపత్రాల స్కాంపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ... బర్త్, డెత్ సర్టిఫికెట్ల స్కాం ప్రభుత్వ వైఫల్యం జీహెచ్‌ఎంసీలో పేరుకుపోయిన అంతులేని అవనీతికి నిదర్శమన్నారు. ఇతరదేశాలకు చెందిన వారు పాతబస్తీలో స్థిరపడి అడ్డదారులలో ధ్రువపత్రాలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా సత్యనారాయణ స్వామి వ్రతాలు



సైదాబాద్: విష్ణుమూర్తికి అత్యంత ప్రియమైన ఫల్గుణ మాసంలో శ్రీసత్యనారాయణ వ్రతాలు ఆచరించే భక్తులకు భోగభాగ్యాలు సిద్ధిస్తాయని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వై.ఎస్.ఆర్. మూర్తి పేర్కొన్నారు. బుధవారం ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో కమిటీ ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. సత్యనారాయణ స్వామి పూజ, వ్రతానికి అవసరమైన వస్తువులు కమిటీ వారు సమకూర్చారు. ఆలయ పండితులు శాస్త్రోక్తంగా భక్తులచే వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు ఓరుగంటి రామచంద్రమూర్తి, రత్నాజీశర్మ, సుబ్రమణ్యశాస్త్రి, సత్యప్రకాశ్, సుబ్బారెడ్డి, మధుసూదనరెడ్డి పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో ఘనంగా మహిళా దినోత్సవం

రంగారెడ్డి కోర్టులు: న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కోర్టులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి ఆర్.తిరుపతి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవనంలో మహిళ పాత్ర పుట్టుక నుంచి చావు వరకు ఎంతో కీలకమని వారికి పురుషులతో సమానంగా హక్కులు ఉంటాయని అభిప్రాయపడ్డారు. అనంతరం న్యాయవాద సంఘం ప్రతినిధులు మహిళా న్యాయమూర్తులను శాలువాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. న్యాయవాద సంఘం ప్రతినిధులు, తెలంగాణ న్యాయవాదుల పరస్పర సహకార సంఘం సంచాలకులు సునితా బర్ల, బాచిరెడ్డి శాయి రెడ్డి, బార్ కౌన్సిల్ సభ్యులు ములుగూరి ఫణీంద్ర భార్గవ్, ఆకుల అనంతసేన్ రెడ్డి, పెద్ద సంఖ్యలో మహిళా న్యాయవాదులు, పీపీలు పాల్గొన్నారు



మట్లాడుతున్న మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి తిరుపతి

ప్రతి అడుగూ ఉజ్వల భవితవైపు సాగాలి

ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్ అనిబిసెంట్ మహిళా డిగ్రీ కాలేజ్‌లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ సాయిశ్రీ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ... విద్యార్థుల్లో కొత్త విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి ఉండాలన్నారు. డిజిటల్ మీడియాను సద్వినియోగ పరచుకోవాలని, అనవసర విషయాలతో సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. అన్ని విషయాలూ నిజమని నమ్మరాదని... పరిశీలన చేసి, వేసే ప్రతి అడుగూ ఉజ్వల భవిష్యత్ వైపునకు పడేలా ప్రణాళికాబద్ధంగా సాగాలన్నారు. అన్ని విషయాలు తల్లిదండ్రులతో పంచుకోవడం వలన ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాలేజీ సెక్రటరీ డాక్టర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ దయాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వీణారెడ్డి అతిథులను సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించాలి

చంపాపేట: విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జైళ్ల శాఖ విశ్రాంత ఐజీ సైదయ్య అన్నారు. బుధవారం చంపాపేట భాష్యం పాఠశాలలో సంతోష్‌నగర్, మీర్‌పేట భాష్యం లిటిల్ చాంప్స్ ప్రాథమిక పాఠశాలల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భాష్యం విద్యా సంస్థల సీఈఓ చైతన్య, జెడ్‌ఈఓ అంకమ్మరావులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సైదయ్య మాట్లాడుతూ... చిన్నారలను సెల్‌ఫోన్ కల్చర్‌కు దూరంగా ఉంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన ఫోక్, వెస్టర్న్, శాస్త్రీయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సునీత, ప్రీతాసునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వార్షికోత్సవంలో పాల్గొన్న సైదయ్య తదితరులు

ట్రాఫిక్ ఎస్ఐపై చర్యలకు పలువురి డిమాండ్

సైదాబాద్: ట్రాఫిక్ పోలీసులు చలానాలు విధిస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ హమాలీ ఆత్మహత్య కేసును పోలీసులు నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సైదాబాద్ పీఎస్ పరిధిలోని చింతల్‌బస్తీకి చెందిన హమాలీ ఎల్లయ్య సోమవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడిన విషయం విదితమే. మృతుడు ఎల్లయ్య ఆత్మహత్యకు ముందు రాసిని సూసైడ్ నోట్‌లో మీర్‌చౌక్ ఎస్ఐ గణేష్ వేధింపుల వలనే తాను చనిపోతున్నానని స్పష్టంగా పేర్కొన్నా అధికారులు కేసు నుంచి అతడిని తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని పలువురు నేతలు ఆరోపించారు.

ట్రాఫిక్ ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ ఫిర్యాదు

హమాలీ ఎల్లయ్య మృతికి కారణమైన మీర్‌చౌక్ ఎస్ఐ గణేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ హైదరాబాద్ ఇన్‌చార్జ్ రమేష్ మాదిగ బుధవారం పార్టీ నాయకులతో కలిసి సైదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ గణేష్ వేధింపులు భరించలేక తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని ఎల్లయ్య సూసైడ్‌నోట్‌లో రాసినా చర్యలు తీసుకోరా అని ఆయన ప్రశ్నించారు.



మృతుడు ఎల్లయ్య (ఫైల్)

ట్రాఫిక్ పోలీసుల ఆగడాలు దారుణం: కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి

మీర్‌చౌక్ ట్రాఫిక పోలీసుల ఆగడాలతో నిత్యం చంపాపేట రహదారిపై ప్రజలు నరకయాతనకు గురవుతున్నారని ఇది ఎంతో దారుణమని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సంవత్సరంలో 300 రోజులు భారత్ గార్డెన్, బృందావనం కాలనీల వద్ద బారికేడ్లు అడ్డుపెట్టి వాహనాల తనిఖీల పేరిట ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సైతం ట్రాఫిక్ పోలీసుల వ్యవహార తీరుపై ట్విట్టర్‌లో స్పందించారని గుర్తుచేశారు. హమాలీ ఎల్లయ్య మృతికి కారణమైన ట్రాఫిక్ ఎస్ఐ గణేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

ఉరికొయ్యలుగా ట్రాఫిక్ చలాన్‌లు: బీజేపీ

ట్రాఫిక్ చలానాలను చెల్లించలేక సామాన్యుడు ఆత్మహత్యకు పాల్పడటం ఎంతో బాధాకరమని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్ అన్నారు. నగరంలో ట్రాఫిక్ పోలీసుల చలానాలు వాహనదారుల పాలిట ఉరికొయ్యలుగా మారుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సైదాబాద్ చింతల్‌బస్తీకి చెందిన హమాలీ తనకు జీవనోపాధిని ఇచ్చే వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకోవడం, కనికరించమని వేడుకున్నా ఫలితం లేక ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి డబ్బు, ఉద్యోగం ఆశ చూపి కేసు పక్కదారి పట్టేలా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పార్టీ తరుపున పోరాడతామన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రతిభకు పదును

చైతన్యపురి: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ముగిసింది. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు, వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్‌ను ఏర్పాటు చేసినట్లు పాఠశాల చైర్మన్ లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి తెలిపారు. విజ్ఞానం అంటే అత్యున్నతమైన సృజనాత్మకత కళారూపం వంటిదన్నారు. లైవ్ ఆర్గాన్స్ వాటి పనితీరు, గ్రహాల నమూనాలు, సేవ్ ఎనివ్రాన్‌మెంట్ వంటి ఎగ్జిబిట్స్ ప్రదర్శించారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాధవి పాల్గొన్నారు.

తెలంగాణ బచావో సదస్సును విజయవంతం చేద్దాం

- టీజేఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పల్లె వినయ్‌కుమార్

మన్సూరాబాద్: తెలంగాణలో అప్రజాస్వామిక పాలన కొనసాగుతోందని, మిలయన్ మార్చ్ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకుందామని తెలంగాణ జన సమితి (టీజేఎస్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పల్లె వినయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 10న నగరంలోని వీఎస్‌టీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ బచావో సదస్సు పోస్టర్‌ను టీజేఎస్ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి కేపీ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లోని మహాత్మా జ్యోతిరావుపూలే, శ్రీకాంత్‌చారి విగ్రహాల వద్ద బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సకల జనుల సమ్మెతో అన్ని వర్గాల ప్రజల అండతో సాధించుకున్న తెలంగాణ ఒక్క కుటుంబానికి మాత్రమే బంగారుమయం అయ్యిందని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమ శక్తులు ఏకమై మరో ఉద్యమానికి సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తొలిదశ, మలిదశ ఉద్యమంలో ప్రొఫెసర్ కొదండరామ్ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కొత్తరవి, విజయ్‌కుమార్, కార్తీక్, రాంప్రసాద్, పరమేశ్‌యాదవ్, సామయ్య, వెంకట్‌రెడ్డి, నారాయణరావు, మధుసూదన్, శేఖర్, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌బీనగర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీజేఎస్ నేతలు